RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 36 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | మంగళవారం 12-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

TELANGANA VANI TELUGU DAILY తెలంగాణ వాణి తెలుగు దినపత్రిక R N I No. APTEL/2012/53127 The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## గృహహింస కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

### - బెయిల్ తిరస్కరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ** భార్యను ఏ భర్త కూడా పశువులా చూడకూడదని, ఆమెకు గౌరవంతో జీవించే సర్వ హక్కులు ఉన్నాయని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ గృహహింస కేసు విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. గృహహింస ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముందస్తు బెయిల్ కోసం వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారించింది. అనంతరం అతడి అభ్యర్థనను తోసిపుచ్చింది. అంతకుముందు పాట్నా హైకోర్టు కూడా అతని బెయిల్‌ను తిరస్కరించింది. నిందితుడు మద్యం మత్తులో భార్యపై దాడి చేశాడని బాధితురాలు తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నేలపైకి తోయడంతో ఇటుక తగిలి ఆమె తలకు గాయమైందని అన్నారు. ఆ తర్వాత

2లో..

## త్వరలో 17 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఎస్ఐఆర్'

### - వెల్లడించిన ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ** రాబోయే కొద్దిరోజుల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) మూడవ దశను ప్రారంభిస్తామని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. 40 కోట్ల మంది ఓటర్లను కవర్ చేస్తూ, మిగిలిన 17 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఎస్ఐఆర్' ఉంటుందని వెల్లడించారు. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరిగాయి. ఈ నేపథ్యంలో 'ఎస్ఐఆర్' ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మూడో దశకు సమాయత్తమవుతుంది. ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్,

2లో..

## ఇది వైఫల్యానికి నిదర్శనం

### - బంగారం కొనొద్దన్న మోదీ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ** ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రజలు త్యాగాలు చేయాలంటూ ప్రధాని చేసిన విజ్ఞప్తి 'వైఫల్యానికి నిదర్శనం' అని ఆయన అభివర్ణించారు. సోమవారం నాడు ఎక్స్ వేదికగా రాహుల్ స్పందిస్తూ " మోదీజీ ప్రజలను త్యాగాలు చేయమని అడిగారు. బంగారం కొనొద్దు,

2లో..

# చట్టం ముందు ఎవరూ అధికులు కారు

### - బండి భగీరథ్ అంశంపై సీఎం సీరియస్

- బండి భగీరథ్ కుమారుడి పోక్సో కేసు
- 8న ఫిర్యాదు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న
- విచారణకు స్పెషల్ టీం ఏర్పాటు చేయాలని ఆదేశం
- కేసు వివరాలను సీఎంకు వివరించిన డీజీపీ సీవీ ఆనంద్



**హైదరాబాద్** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో భిన్నంగా స్పందించారు. ఈ కేసు విచారణ తీరుపై మంగళవారం మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్-చాట్‌లో ఆయన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ కేసును తాను స్వయంగా డీజీపీ ,ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించినట్లు సీఎం తెలిపారు.

#### కేసు ఆలస్యానికి కారణం

మే 8వ తేదీనే పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే, మే 9, 10 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన ఉండటంతో సుమారు 10 వేల మంది పోలీసులు భద్రతా విధుల్లో నిమగ్నమయ్యారని రేవంత్ గుర్తు చేశారు. డీజీపీ నుండి కింది స్థాయి అధికారి వరకు అందరూ పీఎం సెక్యూరిటీలో ఉండటం వల్లే విచారణలో స్వల్ప జాప్యం జరిగిందని, ఇప్పుడు దర్యాప్తు వేగవంతమైందని స్పష్టం చేశారు.

#### - మహిళా ఆఫీసర్ నేతృత్వంలో విచారణ

ఈ కేసు అత్యంత సున్నితమైనది, మైనర్ బాలికకు సంబంధించినది కావడంతో, దీనిని ఒక సీనియర్ మహిళా పోలీస్ అధికారికి అప్పగించాలని సీఎం డీజీపీని ఆదేశించారు. బాధితుల వాంగ్మూలాలను నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిందితులు ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదు చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని రేవంత్ స్పష్టం చేశారు.

#### - బీఆర్ఎస్ నేతలకు సీఎం కౌంటర్

బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేస్తున్న విమర్శలపై రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. మీడియా ముందు మాట్లాడినంత మాత్రాన విచారణలు జరగవు. కేటీఆర్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఖాళీగా ఉన్నారని దర్యాప్తు అధికారులుగా వ్యవహరిస్తామంటే కుదరదు అని ఎద్దేవా చేశారు. రిటైర్డ్ పోలీస్ అధికారి అయిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కు నిబంధనలు తెలియవా అని ప్రశ్నించారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఆయన మాట మార్చిన తీరును రేవంత్ గుర్తు చేస్తూ ఆయన నైతికతను ప్రశ్నించారు.

2లో..

## స్టాలిన్‌తో సీఎం విజయ్ భేటీ

### - తమిళ రాజకీయాల్లో కొత్త విలువలు



**చెన్నై** శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఈ ఎన్నికల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినా సాధారణ మెజార్టీకి అవసరమైన సంఖ్యాబలం సాధించలేకపోయింది. దీంతో చిన్న చిన్న పార్టీల మద్దతు కూడగట్టుకోడానికి దళపతి విజయ్ తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ఆయన నాలుగుసార్లు గవర్నర్‌ను కలవాల్సి వచ్చింది. అన్ని అడ్డంకులను దాటుకుని చివరకు ముఖ్యమంత్రిగా విజయ్ ఆదివారం ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే.ఇదిలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ నివాసానికి సీఎం విజయ్ సోమవారం మధ్యాహ్నం వెళ్లడం ఆసక్తి రేపుతోంది. తమ నివాసానికి వచ్చిన విజయ్‌కు స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ఎదురొచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఆయనను ఆలింగనం చేసుకుని లోపలికి తీసుకెళ్లారు. అనంతం ఎంకే స్టాలిన్‌తో భేటీ కాగా ఈ సందర్భంగా విజయ్‌కు అభినందనలు తెలిపారు. ఈ భేటీలో విజయ్, ఎంకే స్టాలిన్‌తో పాటు ఉదయనిధి కూడా పాల్గొన్నారు. అయితే, టీవీకే వర్గాలు మాత్రం ఇది మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా ఇంకేదో ఉందనే చర్చ జరుగుతోంది.డీఎంకే కూటమిలోని మిత్రపక్షాలు విజయ్‌కు మద్దతు ఇవ్వడం వెనుక స్టాలిన్ వ్యూహం ఉందనే ఊహాగానాల వేళ ఆయన నివాసానికి విజయ్ వెళ్లడం ప్రాధాన్యత ఏర్పడింది. ఇదిలా ఉండగా, స్టాలిన్‌ను కలిసిన తర్వాత ఎండీఎంకే నేత వైకో

2లో..

## బండి భగీరథ్ కేసుతో బీజేపీకి సంబంధం లేదు

- చట్టం తన పని తాను చేసుకుంటుందని స్పష్టీకరణ
- ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని వ్యాఖ్య
- బండి సంజయ్ కుటుంబ ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలన్న బీజేపీ చీఫ్



**హైదరాబాద్** రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ వ్యవహారంలో తెలంగాణ సర్కార్ సీరియస్ అయిన సంగతి తెలిసిందే. వెంటనే ఈ ఘటనపై చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్రంలో సంచలనంగా మారింది. అయితే మే 8వ తేదీనే బాధితుల నుంచి ఫిర్యాదులు వచ్చినా పోలీసులు ఎందుకు చర్యలు చేపట్టలేదని సీఎం నిలదీశారు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. ఈ ఘటన కేవలం బండి సంజయ్ ఫ్యామిలీకి సంబంధించిన అంశమని బీజేపీలో జరిగింది కాదని తేల్చి చెప్పారు. సోమవారం మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు బండి భగీరథ్ కేసుతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. కొంతమంది అనవసరంగా ఈ విషయాన్ని బీజేపీకి అంటగడుతున్నారని

2లో..

# చికెన్ ధరలకు రెక్కలు

### - కిలో రూ.350 దాటిన ధర



**హైదరాబాద్** తెలుగు రాష్ట్రాల్లో నాన్‌వెజ్ ప్రియులకు చికెన్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. వేసవి తాపం ఒకవైపు, వేడుకల సీజన్ మరోవైపు వెరసి చికెన్ రేట్లకు రెక్కలొచ్చాయి. సామాన్యుడికి అందుబాటులో ఉండే మాంసాహారం కాస్తా ఇప్పుడు ప్రీమియం ఐటమ్‌గా మారిపోయింది. గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు అనూహ్యంగా పెరిగాయి. కిలో చికెన్ ధర సాధారణంగా రూ. 200 నుండి రూ. 220 మధ్య ఉండాల్సింది పోయి, ప్రస్తుతం రూ. 320 నుండి రూ. 380 వరకు స్కిన్‌లెస్ పలుకుతోంది. కొన్ని చోట్ల నాటు కోడి ధరలు కిలోకు రూ. 800 వరకు చేరాయి. ఈ అకస్మాత్తు పెరుగుదల మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది.

#### ఎందుకు పెరుగుతున్నాయి?

1. ఎండల తీవ్రత : మే నెలలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు చేరుకోవడంతో కోళ్లు వేడిని తట్టుకోలేక మరణిస్తున్నాయి . దీంతో పౌల్ట్రీ ఫారాల్లో దిగుబడి గణనీయంగా తగ్గింది.
2. ఫీడ్ ఖర్చులు: కోళ్లకు పెట్టే మేత మొక్కజొన్న, సోయా ధరలు పెరగడం వల్ల నిర్వహణ ఖర్చు భారమై, రైతులు కోళ్ల పెంపకాన్ని తగ్గించేశారు.
3. పెళ్లిళ్ల సీజన్: ప్రస్తుతం ముహూర్తాల సీజన్ కావడంతో ఫంక్షన్ హాల్స్, హోటళ్ల నుండి ఆర్డర్లు విపరీతంగా పెరిగాయి. డిమాండ్ ఎక్కువగా ఉండి, సప్లై తక్కువగా ఉండటంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

2లో..

## మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

### - పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జెండా పండుగ

**హైదరాబాద్** తమ పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు నెల రోజుల పాటు వాడవాడలా జెండా పండుగలు నిర్వహించనున్నట్లు కవిత నేతృత్వంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ప్రకటించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహిస్తామని తెలిపింది. పార్టీ ఆవిర్భావ సభలో తెలిపిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివరిస్తారని వెల్లడించింది. నేడు తెలంగాణ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎక్కడికక్కడ గళమెత్తవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలకు ఇప్పటికే సూచించినట్లు తెలిపింది. అందులో భాగంగా రాష్ట్రస్థాయి అంశాలతో పాటు స్థానిక సమస్యల పట్ల కూడా అక్కడి శ్రేణులు స్పందించడం, అవసరమైనచోట పోరాటానికి సిద్ధంగా ఉంటారని తెలిపింది. టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా కార్యకర్తలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని పిలుపునిచ్చింది. కలిసి వచ్చే వారిలో సమాజం పట్ల




2లో..

## మోదీతో కలిసి పనిచేయడానికి రెడీ

- ప్రధాని మోదీ పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన
- అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రంతో కలిసి వెళ్తామని వెల్లడి
- పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా కలిసి పనిచేస్తామని స్పష్టం



**హైదరాబాద్** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా హైదరాబాద్ హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి ఒకే వేదికపై కనిపించడం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే తెలంగాణ అభివృద్ధిపై ప్రధాని మోదీ పెద్ద మనసు చూపించాలని రేవంత్ రెడ్డి కోరగా తమతో కలిసి రావాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అయితే ఇప్పుడు ఈ వ్యాఖ్యలే తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలోనే ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.ప్రధాని మోదీ తమతో కలిసి రావాలనే పిలుపును తాను స్వాగతిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మీడియాతో సోమవారం చిట్‌చాట్‌గా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ఆదివారం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున తాను పాల్గొన్నట్లు వెల్లడించారు. ఇక తమతో కలిసి పనిచేయాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపులో ఎలాంటి రాజకీయాలు లేవని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వికసిత్ భారత్ నినాదం లాగే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విజన్ 2047ను సాధించేందుకు తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి నడుస్తుందని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిని అవలంబించి ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఇక కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో పార్టీలు వేరుగా ఉన్నా ఆ పార్టీల సిద్ధాంతాలు వేరే అయినా అభివృద్ధి కోసం మాత్రం కలిసే పనిచేస్తామని మరోసారి నొక్కి చెప్పారు. తాను గతంలో ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లి అక్కడి కేంద్రమంత్రులను, ప్రధాని మోదీని కలిసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు

2లో..

తెలంగాణ వాణి



# అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదు

**- తేమ పేరిట జలగలలాగ రైతులను దోచుకుంటున్న మిల్లర్లు, అధికారులు.**

**- ధాన్యం కొనుగోలు ప్రకటనలకే పరిమితం.**

**వనపర్తి** వరి,మొక్కజొన్న వెంటనే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మెరుపు ధర్నా. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వరి,మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కొనుగోలు కేంద్రాలు తాళ్ళ చెరువు,చినగుంటపల్లి,గోపాల్ పేట మరియు వనపర్తి మార్కెట్ యార్డును సందర్శించి రైతుల గోడు విని మార్కెట్ యార్డులో మెరుపు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నెలల తరబడి వేచి చూస్తున్న రైతులను ముప్పతిప్పలు పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని దుయ్యబట్టారు. ప్రతిగింజ కొంటాం అన్న మంత్రుల,అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితం అయ్యినాయని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకున్న,కరెంటు కోతలు ఉన్నా, సాగునీరు ఇవ్వకున్నా అష్టకష్టాలు పడి పండించిన వరి మొక్కజొన్న ధాన్యములను కొనకుండా రైతులను హరిగోసలు పెడుతున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదని హెచ్చరించారు. ట్రాన్స్పోర్టు,హమాలీల కొరత,గన్ని బ్యాగుల కొరత తీర్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. యాసంగి పంటలో ఎటువంటి తరుగు ఉండదని తెలిసి కూడా క్వింటాలుకు 10కిలోల తరుగు తీస్తూ రైతులను జలగల లాగ మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం యాసంగిలో రైతులు 65లక్షల 45వేల ఎకరాలలో వరి సాగు చేశారని 1కోటి 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం ఉన్నప్పటికీ కేవలం 15,16లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంటను 16లక్షల 46వేల ఎకరాల లో సాగు జరిగిందని వర్షాభావం వల్ల రైతులు మొక్కజొన్న పంటకు ప్రాధాన్యత ఇచ్చారని ఎక్కడ చూసినా మొక్కజొన్న కుప్పలు కుప్పలుగా రాశులు కనిపిస్తున్నాయని నేటికి ఒక్క క్వింటాలు మొక్కజొన్న కొనుగోలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కె.సి.ఆర్ హయాములో రైతులకు సకాలములో యూరియా ,కరెంట్,సాగునీరు అందించి మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో రైతులు వైభోగంగా గ్రామాలలో బొడ్రాయి,పెద్దమ్మ పండుగలు నిర్వహించుకుని సౌభాగ్యంగా ఉన్నారని కొనియాడారు. కనీసం యూరియా అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని



## కేంద్ర రైల్వే మంత్రితో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ

- పల్నాడు ప్రాంత రైల్వే సమస్యలపై కీలక వినతులు
- పిడుగురాళ్ల - రామాయపట్నం పోర్ట్ నూతన రైల్వే లైన్ కోసం వినతి
- విజయవాడ - బెంగళూరు వందే భారత్ ప్రారంభించాలని విజ్ఞప్తి
- నడికుడి, పిడుగురాళ్లలో సూపర్‌ఫాస్ట్ రైళ్ల స్టాపేజ్ కోసం వినతి



**నరసరావుపేట** నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిశారు. ఈ సందర్భంగా పల్నాడు ప్రాంత రైల్వే వ్యవస్థలో మార్పులు తీసుకురాగల మూడు కీలక ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాలను మంత్రి కి సమర్పించారు.

1. పిడుగురాళ్ల – రామాయపట్నం కొత్త రైల్వే లైన్:పల్నాడు ప్రాంతంలోని సిమెంట్, సున్నపురాయి, వ్యవసాయ మరియు లాజిస్టిక్స్ రంగాలు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే రామాయపట్నం పోర్టుతో అనుసంధానం అత్యంత కీలకమని ఎంపీ వివరించారు. ఇందుకోసం కొత్త రైల్వే లైన్ నిర్మించాలని కోరారు. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. 2. విజయవాడ – బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్:పల్నాడు జిల్లా నుండి నిత్యం వేలాది మంది ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు బెంగళూరుకు ప్రయాణిస్తున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణ సమయాన్ని తగ్గించి అత్యున్నత సౌకర్యాలు అందించేలా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించేలా చొరవ తీసుకోవాలని కోరారు. 3. నడికుడి, పిడుగురాళ్లలో సూపర్‌ఫాస్ట్ రైళ్ల స్టాపేజ్:ప్రజల సౌకర్యార్థం సికింద్రాబాద్ – తిరుపతి వందే భారత్ (20701) మరియు లింగంపల్లి – విజయవాడ ఎక్స్‌ప్రెస్ (12796) రైళ్లను నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని, పల్నాడు ప్రాంత రైల్వే అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎంపీ వెల్లడించారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి



**సిద్దిపేట** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలపై వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 94 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్

**- వనపర్తిలో ఎన్ ఎస్ యూ ఐ గర్జన!**




**వనపర్తి.**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో (ఖూఅూా) కేస్ రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ఞఖఅఅ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఉవ్వెత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే, చట్టం ముందు మోకరిల్లాల్సిందే. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఎన్ ఎస్ యూ ఐ హెచ్చరించింది. బేటీ బచావో ? బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని నాయకులు మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు.అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , రఫీక్ , నరేష్ , కార్తీక్ , రాజు , భాను , శివాజీ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి.



**వనపర్తి..**పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కమ్యూనిటీ పరమైన అభివృద్ధి జరగడం శుభసూచకమని గ్రామాలోని అన్ని సంఘాలు బలోపేతం అయిన రోజున గ్రామం బలపడుతుందని ప్రతి ఒక్క సంఘం బలపడాలని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామాలలోని ప్రతి సంఘం అభివృద్ధి చెందాలని అందుకు; తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి సేవా సమితి సభ్యులు నా మనసును తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ముందు ఎవరూ అధికులు కారు

ఒక మైనర్ బాలికకు సంబంధించిన విషయం కాబట్టి అందరూ బాధ్యతగా ఉండాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**- పక్షపాతం లేదు.. గతంలోనూ చర్యలు తీసుకున్నాం**

గతంలో కేటీఆర్ బంధువుకు సంబంధించిన డ్రగ్స్ కేసులో కూడా తాము వెనకాడకుండా చర్యలు తీసుకున్నామని రేవంత్ గుర్తు చేశారు. బండి భగీరథ్ కేసులో కూడా పోలీసులు స్వయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఎవరికీ మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ విమర్శల కోసం అధికారులపై ఒత్తిడి తేవడం సరికాదని ఆయన హితవు పలికారు.

## గృహహింస కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

కర్రతోనూ దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడు మూడు వివాహాలు చేసుకున్నాడని కోర్టుకు తెలిపారు. ఇప్పుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బాధితురాలు అతడి మొదటి భార్య. బాధితురాలి వాదనలు విన్న న్యాయస్థానం, "మీరు మీ భార్యను ఎందుకు కొట్టాలనుకున్నారు? ఇలాగే వేధిస్తే ఆమె మిమ్మల్ని వదిలి వెళ్ళిపోతుంది కదా. మీరు రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోండి" అని సూచించింది. నిందితుడి ముందస్తు బెయిల్‌ను తిరస్కరించింది.

## త్వరలో 17 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఎస్ఐఆర్'

తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కేరళ, పుదుచ్చేరి, అండమాన్ నికోబర్ దీవులు, లక్షద్వీప్, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, బీహార్ రాష్ట్రాలలో 'ఎస్ఐఆర్' చేపట్టారు. అసోంలోనూ ప్రత్యేక సవరణ కార్యక్రమం జరిగింది. మొత్తం దేశంలోని 99 కోట్ల మంది ఓటర్లలో 60 కోట్ల ఓటర్లకు సంబంధించిన 'ఎస్ఐఆర్' ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. వాస్తవానికి, ఏప్రిల్ నుంచి సర్ ప్రక్రియ చేపట్టనున్నట్లు పై రాష్ట్రాలకు ఫిబ్రవరి 19వ తేదీన ఈసీ లేఖ రాసింది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు సహా వివిధ కారణాల వల్ల బ్రేక్ పడింది. వాటితో పాటు ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు సుప్రీంకోర్టుకు వెళ్ళడం కూడా జాప్యానికి కారణమైంది.

## ఇది వైఫల్యానికి నిదర్శనం

విదేశాలకు వెళ్లొద్దు, పెట్రోల్ వాడకం తగ్గించండి అన్నారు. ఇవి ఉపన్యాసాలు కాదు వైఫల్యానికి రుజువులు" అని పేర్కొన్నారు. "12 ఏళ్లలో ఆయన దేశాన్ని ఇంతటి స్థితికి తీసుకొచ్చారు. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైకి నెట్టివేసి, తాము తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక 'కాంప్రమైజ్డ్ ప్రధాని' దేశాన్ని నడిపించడం ఇక సాధ్యం కాదు" అని రాహుల్ తీవ్రంగా విమర్శించారు.

**- ప్రధాని విజ్ఞప్తి ఇదే..**

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, పశ్చిమాసియా సంక్షోభం వల్ల దేశ విదేశీ మారక నిల్వలపై తీవ్ర ఒత్తిడి పడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఏడాది పాటు బంగారం కొనడం ఆపాలని, విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించి, మెట్రో, కార్ పూలింగ్ వంటివి ఉపయోగించాలని సూచించారు. అలాగే, వర్క్ ఫ్రమ్ హోమ్ (ఇంటి నుంచే పని) విధానాన్ని మళ్లీ పాటించాలని, వంట నూనెలు, ఎరువుల వాడకం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఏ విధంగానైనా విదేశీ మారకాన్ని ఆదా చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## స్టాలిన్‌తో సీఎం విజయ్ భేటీ

నివాసానికి విజయ్ వెళ్తారని సమాచారం. ఈ పార్టీ కూడా డీఎంకే కూటమిలో ఉంది. నాలుగు చోట్ల ఆ పార్టీ పోటీ చేసినా ఒక్క చోట కూడా విజయం సాధించలేదు. అలాగే, ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన మిత్రపక్షం విదుతలై చిరుతగైల్ కట్చి (విసికె) పార్టీ అధ్యక్షుడు తిరుమావళవన్‌కు కూడా విజయ్ కలవనున్నట్లు సమాచారం. అశోక్ నగర్‌లోని ఆయన నివాసానికి మంగళవారం వెళ్లనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఇవన్నీ మర్యాదపూర్వక భేటీలు అయితే అన్నాడీఎంకే నేతలను విజయ్ కలుస్తారా? ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం పళనిసామి ఇంటికి వెళ్తారా? అనే ఉత్కంఠ నెలకొంది.

## బండి భగీరథ్ కేసుతో బీజేపీకి సంబంధం లేదు

అసహనం వ్యక్తం చేశారు. బండి భగీరథ్ కేసులో బండి సంజయ్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. ఇది న్యాయపరమైన అంశమని ఈ విషయంలో చట్టం చేయాల్సిన పని చేస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. మరోవైపు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ సక్సెస్ కావడం పట్ల బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సభ విజయవంతం కావడానికి సహకరించిన వారు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.మరోవైపు ఇదే వ్యవహారంపై ఆదివారం రోజున ప్రధాని మోదీ సభలో మాట్లాడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కంటతడి పెట్టుకున్న సంగతి తెలిసిందే. కొందరు కావాలనే తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేని కొంతమంది దద్దమ్మలు ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ పార్టీకి తలవంపులు తెచ్చే పనులు తాను ఎన్నటికీ చేయబోనని బండి సంజయ్ తేల్చి చెప్పారు.

## చికెన్ ధరలకు రెక్కలు

**సరఫరా కొరత - డిమాండ్ పెరుగుదల**

తెలంగాణలో రోజుకు సగటున 11 లక్షల కిలోల చికెన్ వినియోగం ఉంటుంది. అయితే ప్రస్తుతం ఎండల వల్ల కోళ్లు బరువు తూగకపోవడం 1.5 కిలోలకే పరిమితమవడం వల్ల మార్కెట్లోకి తక్కువ మాంసం వస్తోంది. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ నుండి కూడా హైదరాబాద్ మార్కెట్‌కు కోళ్ల సరఫరా తగ్గడం ధరల పెరుగుదలకు మరో కారణం. గ్యాస్ సిలిండర్, నూనె ధరలు ఇప్పటికే భారంగా మారాయి. ఇప్పుడు చికెన్ కూడా కిలో రూ. 400 కి చేరువలో ఉండటంతో ముక్క లేనిదే ముద్ద దిగని సామాన్యుడికి ఇది పెద్ద దెబ్బ అని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో నెల రోజుల వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

బాధ్యత, అంకితభావం కలిగిన చురుకైన కార్యకర్తలతో సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపింది. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జన సమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దామని పిలుపునిచ్చింది.

## మోదీతో కలిసి పనిచేయడానికి రెడీ

ఆశించిన మద్దతు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి కాస్త అసహనం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిన్న ప్రధాని మోదీ ముందే సభలో చెప్పినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా తనకు ప్రధాని మోడీ 2 గంటల సమయం ఇస్తే తెలంగాణ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళికలను వివరిస్తామని వెల్లడించారు.

## నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన 'పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్

**నంద్యాల, మే 11:** నంద్యాల జిల్లా యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన "పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ సోమవారం ఘనంగా ఎస్.పి.జి గ్రౌండ్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఇంతటి భారీ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన పిడతల సుధాకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుండి సుమారు 50 జట్లు పాల్గొంటున్నాయి. నేటి నుంచి ప్రారంభమైన ఈ పోటీలు మే 20వ తేదీ వరకు ఉత్సాహంగా సాగుతాయని తెలిపారు. విజేతలకు ప్రోత్సాహకంగా భారీ నగదు బహుమతులను ప్రకటించారు ప్రథమ బహుమతి: రూ. 50,000/- (దాత: పిడతల సుధాకర్), ద్వితీయ బహుమతి: రూ. 30,000/- (దాతలు: ఏరుకలా నాగేంద్ర, ఔక్ సంపత్, గుండి ప్రేమ్), తృతీయ బహుమతి: రూ. 20,000/- (దాతలు: సింహాసనం నాగేష్, స్కైనెట్ సాయి జయంత్) ఇవ్వడం జరుగుతుందని తెలిపారు

# బొందుగుల గ్రామంలో పొలంలోని గడ్డి కట్టలు దగ్ధం



రాజపేట మే: 11(తెలంగాణ వాణి విలేఖరి) యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో మరల రమేష్, మరల అనిల్ అనే ఇద్దరు రైతులకు సంబంధించిన పొలంలోని గడ్డి కట్టలు మొత్తం దగ్ధమయ్యాయి.

# హనుమాన్ జయంతి సందర్భంగా భీమేశ్వర ఆలయంలో భక్తులకు ప్రత్యేక వేసవి సౌకర్యాలు







వేములవాడ,మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో దేవస్థానం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే కొన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా,మరికొన్ని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.ఆలయ ప్రాంగణంలో భారీ ఫ్యాన్లు, క్యూలైన్లలో జంబో కూలర్లు ఏర్పాటు చేస్తున్నారు.అలాగే భక్తులకు నీడ కల్పించేందుకు చలువ పందిళ్లు, చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేశారు.శ్రీ రాజరాజేశ్వర జల ప్రసాదం ఆధ్వర్యంలో సేవా వాలంటీర్ల సహకారంతో చల్లని తాగునీటి పంపిణీ నిర్వహిస్తున్నారు.కూల్ బబుల్స్ ద్వారా నిరంతరం భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచుతున్నారు. మహా మండపంలో ఎయిర్ కండిషనర్లు (ఏసీలు), ఫ్యాన్లు ఏర్పాటు చేయగా, మూల విరాట్టు దర్శన మార్గాల్లో జంబో కూలర్లు ఏర్పాటు చేసి భక్తులకు చల్లని వాతావరణం కల్పిస్తున్నారు.అదేవిధంగా భక్తులకు ప్రసాదాల పంపిణీ, దర్శన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాలు సక్రమంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్,దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ఆలయ ఈవో రమాదేవి ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# దౌర్జన్యంగా వాటర్ ట్యాంకులను కూల్చివేసిన కౌన్సిలర్ భర్త ...

## మున్సిపల్ కమిషనర్ కు బాధితుల ఫిర్యాదు



హుస్నాబాద్,మే 11 తెలంగాణ వాణి ప్రతినిది మున్సిపల్ పరిధిలోని ఆరేపల్లిలో కౌన్సిలర్ భర్త దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నాడని బాధిత కుటుంబాలు ఆరోపించాయి. అభివృద్ధి పనుల పేరుతో మున్సిపల్ అనుమతులు లేకుండానే ఇంటి ప్రహరీ గోడలు, వ్యక్తిగత వాటర్ ట్యాంకులు, ప్రభుత్వ వాటర్ ట్యాంక్‌ను కూల్చివేశాడని వట్టె మల్లేశం కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో పలువురు కుటుంబాలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయని వాపోయారు.ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, తమ ఇంటికి జరిగిన నష్టంపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విషయమై వట్టె మల్లేశం, కోట మల్లేశం, పెద్ది ఓదయ్యలు మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోకపోతే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నంకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

## ఆర్డీవో రాధాభాయి

### వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం




వేములవాడ,మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి) : వేములవాడలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేములవాడ ఆర్డీవో రాధాభాయి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటికి వేగంగా పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వేములవాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు, ఆదాయ ధృవపత్రాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అర్జీలు సమర్పించారు. అందిన వినతిపత్రాలను ఆర్డీవో రాధాభాయి స్వయంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు.ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో తమ సమస్యలను ప్రజావాణి ద్వారా తెలియజేస్తున్నారని,అధికారులు కూడా బాధ్యతాయుతంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రాధాభాయి కోరారు.

# తెల్లాపూర్ - ఉస్మాన్ నగర్‌లో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం













తెల్లాపూర్ మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి) తెల్లాపూర్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి, ఎల్లమ్మ, బీరప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మరియు ధ్వజస్తంభ స్థాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తుల సహకారంతో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ అక్క మహంకాళి సమేత శ్రీ బీరప్ప స్వామి విగ్రహం, శివలింగం, మునీశ్వరుని విగ్రహం, జంట నాగుల ప్రతిష్ఠలను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అలాగే ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది. కార్యక్రమాల్లో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మండపారాధన, హోమాలు, కలశ స్థాపన, అభిషేకాలు, అన్నదానం వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, ఆలయ ప్రాంగణం భక్తిరసంతో కళకళలాడింది.

# 108 అంబులెన్సును ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి



పెద్దపల్లి :మే, 11(తెలంగాణ వాణి ప్రతినిధి )ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత మెరుగ్గా అందించాలని ఉద్దేశంతో 108 అంబులెన్సు సేవలను జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంబులెన్సులో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, మందులు, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. అలాగే సిబ్బంది సమయపాలన, సేవల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానంపై వివరాలు తెలుసుకున్నారు.ప్రజలకు అత్యవసర సమయాల్లో వేగంగా నాణ్యమైన సేవలు అందించడం 108 సిబ్బంది ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కాల్‌కు వెంటనే స్పందిస్తూ రోగులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించాలని సూచించారు.ఈ తనిఖీలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి , ఈఎంటి మధుకర్ , పైలట్ సదానందం సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



నాగిరెడ్డిపేట మండలం మే 11:( తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డిపేట మండలం లోని పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గంగారం బదిలీపై వెళ్తున్నాడని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు అతనిని శాలువాతో సత్కరించారు . ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య , నాయకులు పేరుపల్లి సాయిబాబా , గోపాల్పేట్ సర్పంచు వంశీకృష్ణ గౌడ్ , వాడి సర్పంచ్ మహేందర్ , మెల్ల కుంట తండా సర్పంచ్ బాల్య నాయక్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# భవిత సెంటర్ ప్రారంభం



ధర్మారం :మే 11(తెలంగాణ వాణి ) ప్రజాపాలన ప్రగతి –ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ధర్మారం ఆవరణలో భవిత సెంటర్ ను స్థానిక సర్పంచ్ ద్యాగేటి రాజేశ్వరి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ ధర్మారం మండలంలో మొత్తం 100 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారని, ప్రాథమిక పాఠశాల ధర్మారం నందు 13 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారని వీరి సౌకర్యార్థం మండల కేంద్రంలో భవిత సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఐఇఆర్పి రమ్య పిల్లలపై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారని తెలిపారు. వారానికి రెండు రోజులు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీనిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.అనంతరం ఫిజియోథెరపిస్టు డా.దిలీప్ పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు,సెక్రెటరీ రాజేందర్, కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షీలా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, ఐ ఈ ఆర్ పి రమ్య, తల్లిదండ్రులు, ఏం ఐఎస్ ,సి సి ఓ , ఆర్ పి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్మదిన సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం



వనపర్తి , మే 11, ( తెలంగాణ వాణి ప్రతినిధి )వనపర్తి మండలం తాడిపత్రి మాజీ సర్పంచ్ జోగు శాంతన్న మనమరాలు, ప్రియాంక క్రాంతి కుమార్ మొదటి కూతురు మూడవ పుట్టినరోజు కార్యక్రమం చిట్యాల దగ్గర గల చేయూత ఆశ్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జోగు శాంతన్న మాట్లాడుతూ ఈ ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బిడ్డలకు మంచి సేవలు చేస్తున్నారు. మునుముందు ఈ ఆశ్రమం మరింత అభివృద్ధి చెంది పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంధం నాగరాజు, తాడిపత్రి మహేష్, బాల వర్ధన్, చంద్రకాంత్,దయాకర్, హవిలా, రంగు తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబానికి న్యాయం చేయాలన బిఆర్ఎస్ నాయకులు



నాగిరెడ్డిపేట మండలం మే 11:( తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇటీవల జరిగిన మైనర్ బాలికపై లైంగికంగా దాడి చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు భగీరథును శిక్షించాలని డిమాండ్ చేశారు . ఇట్టి ప్రెస్ మీట్ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య మాట్లాడుతూ... కేసు విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పనిచేస్తున్నాయని ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ నిష్పక్షవాతంత్ర వ్యవహరించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు . మైనర్ బాలిక సంబంధించిన కావడంతో పారదర్శకంగా విచారణ నిర్వహించి, నిజాలను బయటపెట్టి తగు శిక్షణ విధించాలన్నారు. నేటికీ మూడు రోజులు పూర్తయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం అయినటువంటి పరిస్థితిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .కేసును తప్పుగా పట్టించేలా చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు . బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు . బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండల సర్పంచులు వంశీకృష్ణ గౌడ్ ,బాల్య నాయక్ , సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సాయిబాబా, హనుమంత రెడ్డి , దుర్గా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

RNI No. APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY

## తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభం







రామచంద్రపురం/తెల్లాపూర్ మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి) విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "సమ్మర్ క్యాంప్ 2026" నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ మే 11వ తేదీ నుండి మే 25వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతుందని చెప్పారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు బాలురు, బాలికలు ఈ క్యాంప్‌లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు స్టిచింగ్, నిట్టింగ్, సంగీతం,క్లాసికల్ డాన్స్, డ్రాయింగ్, పెయింటింగ్, వ్యక్తిత్వ వికాసం, చెస్, ఇండోర్ గేమ్స్, మ్యాథమెటిక్స్ మోడల్స్, సైన్స్ ఎక్స్‌పెరిమెంట్స్, క్రీడలు, కథా విన్యాసం, క్విజ్ పోటీలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్యాంప్‌లో పాల్గొనే విద్యార్థులకు ప్రతిరోజూ ఆరోగ్యకరమైన అల్పాహారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, వినోదాత్మక కార్యక్రమాలు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు హెడ్‌మాస్టర్ టి. భాస్కర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ఉచిత సమ్మర్ క్యాంప్‌లో చేర్పించి వారి ప్రతిభను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## శక్తికి, పరక్రమానికి ప్రతీక పంచముఖ హనుమాన్

### బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 11 (తెలంగాణ వాణి) గాజుల రామారం డివిజన్ మహాదేవ పురం శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన పంచముఖ హనుమాన్, నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ , ముఖ్య ఆతిథిగా హాజరై పంచముఖ హనుమాన్ ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శక్తికి, పరాక్రమానికి ప్రతీక పంచముఖ హనుమాన్ అని, పంచముఖి హనుమాన్ స్వామి వారి ఆశీస్సులు భక్తులపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుగ్యాల సాయి ప్రసాద్, రవీందర్ రెడ్డి, సింహాచలం, ప్రభాకర్ రెడ్డి, నవీన్, రంగారావు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్, ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, బోయిని మహేష్, చిన్నా చౌదరి, సాయిబాబా, రాములు గౌడ్, నవీన్, మహేష్, శ్రావణ్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో గంగన్న కుంట చెరువు చెరువును కాపాడాలని తహసీల్దార్ కు వినతి




టేక్మాల్ / మే 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి) టేక్మాల్ మండల పరిధిలోని చంద్రు తాండ లో చెరువు కబ్జా కు గురైందని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి లో తాండ రైతులు తహసీల్దార్ తులసిరామ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తాండ పరిధిలోని గంగన్న కుంట చెరువు శిఖం భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఆ భూమిలో పంటలు సాగుచేసుకుంటున్నారని ఆరోపించారు. సుమారు 8 ఎకరాల 12 గుంటల విస్తీర్ణం గల చెరువును కబ్జా చేసి 1 ఎకరం నర భూమి చెరువుగా మిగిల్చారని రైతులు ఆవేదన చెందారు. 2006 లో ప్రభుత్వ అధికారులు చేసిన సర్వే లో చెరువు 8.12 గుంటలు ఉందని నిర్ధారించారు. అయితే కొందరు వ్యక్తిలు రాజకీయ నాయకుల అండతో చెరువును వారి ఇష్టరాజ్యాంగ వ్యవహరించి చెరువును కబ్జా చేశారని వారు పేర్కొన్నారు. ఇదే విషయమై మార్చ్ నెలలో కలెక్టర్ కు తాండ రైతులు ప్రజా వాణి లో పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పిర్యాదు అనంతరం సర్వే అధికారులు కలెక్టర్ ఆదేశాలతో చెరువును సర్వే చెయ్యడానికి వెళ్లగా ఆ భూమిలో వరి పంట ఉన్నందున పంట కోత అనంతరం సర్వే చేస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు.చెరువు కబ్జాకు గురికావడం వల్ల చెరువులో నీరు నిలువ లేక పశువులు, పంట చెరువు కింద పంటలు సాగు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని అన్నారు.ఇప్పుడు ఆ పంట కోత కోయడం జరిగిందని చెరువును సర్వే చేయించి కబ్జా కొరల్లో చిక్కుకున్న ప్రభుత్వ చెరువును కాపాడి చెరువు హద్దులను గుర్తించి తాండ ప్రజల సమస్యను పరిష్కరించాలని రైతులు తహసీల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ తాండ నాయకుడు కాట్రోత్ విట్టల్ నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్, వార్డ్ మెంబెర్ లు దశరథ్, నరేందర్,గేమ్యాలాల్,చందర్, నిఖిల్,చంద్రుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# వింత రోగాలతో రోడ్డుపై కుక్కలు సంచారం

## వేసవిలో భయపడుతున్న విద్యార్థులు, ప్రజలు

వనపర్తి : మే 11, (తెలంగాణ వాణి ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రం లోని పట్టణ వీధుల్లో విధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. మున్సిపల్ అధికారులు తూతూ మంత్రంగా వార్డులో కుక్కలు పట్టివేత. వింత రోగాలతో రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నా విధీకుక్కలు. ఒంటిపైన ఎలాంటి వెంట్రుకలు లేని రోగంతో ఉన్న కుక్కలు దాదాపు నాలుగైదు వనపర్తిలో తిరుగుతున్నాయి. కుక్కలు మనుషులపై మూగజీవులపై అనేక దాడులు, ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని వనపర్తి మున్సిపల్ అధికారులు, వనపర్తి మున్సిపాలిటి లోని కాలనీలలో కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెం బడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేతెత్తుతున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వేళ్లే వారిపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటిలో గతంలో చిన్నారులు కుక్కల భారీన పడిగాయాల పాలైన మున్సిపల్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మున్సిపాలిటిలో వీధి కుక్కల నిర్మూలనకు అధికారుల చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల స్వైర విహారంపై స్పందించి నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటిలో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగింది. మరోమారు పెద్ద ప్రమాదం చోటు చేసుకోక ముందే మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కలను బెడద నుంచి ప్రజలను విముక్తులను చేయాలి.

### కుక్కల వల్ల సోకే వ్యాధులు.

వీధి కుక్కల స్వైర విహారం వల్ల ప్రజలకు కొన్ని వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కుక్కకాటు ద్వారా రా బిస్ ఇతర వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ సోకే అవకాశం ఉంది. అంతేకాకుండా, పరాన్నజీవులు, లైమ్ వ్యాధి, రాకీ మౌంటెన్ మచ్చల జ్వరం మొదలైన వ్యాధులు కూడా సోకే ప్రమాదం ఉంది. రాబిస్‌అనేది ఒక వైరల్ వ్యాధి, ఇది జం తువుల ద్వారా మానవులకు సోకుతుంది. కుక్కకాటు ద్వారా రాబిస్ సోకితే, అది ప్రాణాంతకం కావచ్చు. వీధి కుక్క లు కలుషితమైన ప్రాంతాలలో సంచరిస్తూ, వాటి ద్వారా బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ సోకే ప్రమాదం ఉంది. వీధి కుక్కలకు టిక్ వంటి పరాన్నజీవులు సోకి ఉంటాయి. ఈ పరాన్నజీవులు కుక్కకాటు ద్వారా మానవులకు సోకి, లైమ్ వ్యాధి, రాకీ మౌంటెన్ మచ్చల జ్వరం మొదలైన వ్యా ధులకు కారణం కావచ్చు. వీధి కుక్కలు కాటు వేయడం వల్ల



గాయాలు, ఇన్ఫెక్షన్లు, రాబిస్ ఇతర వ్యాధులు సోకే అవకాశం ఉంది. కుక్కకాటుకు గురైనట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. రాబిస్ వ్యాధిని నివారించడానికి, టీకాలు వేయించుకోవడం అవసరం. పెంపుడు కుక్కలను కలిగి ఉంటే, వాటిని వ్యాధి రహితంగా చూసుకోవాలి.

## కరెంటు షాక్ తో పాడి గేదె మృతి



మిర్యాలగూడ: మే11 (తెలంగాణ వాణి ప్రతినిధి) దామరచర్ల మండలశీ వీర్లపాలెం గ్రామంలో రెండు రోజుల క్రితం తప్పిపోయిన పాడిగేదే కరెంట్ షాక్ తో మృతి చెంది విగత జీవి గా కనబడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే వీర్లపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి రవి తన పాడి గేదెను వేసవికాలం కావడంతో ఆహారం కోసం వదిలేయగా రోజు గడ్డి మేసి తిరిగి వెళ్లి ఇంటికి వచ్చేది.కానీ రెండు రోజుల క్రితం వెళ్లిన గేదే తర్వాత ఎంతకు ఇంటికి రాకపోయేసరికి రైతు గాలించగా కాలువ వద్ద వైరు తెగిబడి కరెంట్ షాక్ తో మృతి చెందిన స్థితిలో అలాగే ఉంది.సుమారు లక్ష రూపాయల గేదె మృతి చెందడంతో రైతు రవి కన్నీరు మున్నీరుగా ఏడవడం పలువురిని ఆవేదనకు గురి చేసింది.రైతు కు కరెంట్ డిపార్ట్మెంట్ తగిన న్యాయం చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## జనగణనలో భాగంగా గృహాల లెక్కింపు కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలి.

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ (తెలంగాణ వాణి) అందరు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇండ్లను సరిగా పరిశీలిస్తున్నది లేనిది తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి, చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయా సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత జిల్లా అధికారులతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజావాణిలో ఇందిరమ్మ ఇండ్లకై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కొత్తగా మంజూరు చేసే ఇండ్లకు గజిటెడ్ అధికారి ధ్రువీకరించిన తర్వాత లాగిన్ కు పంపించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లపై మండల ప్రత్యేక అధికారులు తక్షణమే ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబా నికి ఇందిరమ్మ ఇల్లు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.



కోరుట్ల:మే 11 (తెలంగాణ వాణి)కోరుట్ల నియోజక వర్గంలో ఏ ఒక్క కుటుంబం ఇల్లు లేకుండా ఉండకూడదని సొంత ఇల్లు లేని వారందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూ రు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నా రు.మల్లాపూర్ మండలం సాతారంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొని సోమవారం గృహప్రవేశం చేసిన కుటుంబాన్ని అభినం దించి వారికి నూతన వస్త్రాల ను అందజేసి సత్కరించారు. ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని సొంత ఇల్లులేని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని జువ్వాడి కృష్ణా రావు తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ పోతవేణి నారాయణ,మాజీ ఎంపిటిసిలు గున్నాల శ్రీని వాస్,హన్మంత్ నాయకులు అంతడుపుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమగ్ర సవరణ మ్యాపింగ్

# పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



మంచిర్యాల మే 11 (తెలంగాణ వాణి) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, మ్యాపింగ్ ప్రక్రియపై వారి అనుమానాలను నివృత్తం చేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న ఫారం-6, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీలు ఏర్పాట్లు

### మంత్రి, ఎంపీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన: వొడ్నాల శ్రీనివాస్



రామకృష్ణాపూర్, మే 11 (తెలంగాణ వాణి) రాబోయే ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పూర్తి స్థాయిలో రామకృష్ణాపూర్ పట్టణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.దాదాపు 20 సంవత్సరాల తర్వాత పట్టణ కాంగ్రెస్ పార్టీకి అన్ని విభాగాల్లో పూర్తి స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే పలువురు నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని అన్నారు.మూడు రోజుల్లో అధికారికంగా కమిటీలను ప్రకటిస్తామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా పాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రతి ఆదివారం సంతకం చేసేందుకు వస్తూ మీడియా ముందు "అక్రమ కేసులు" అంటూ మాట్లాడడం సరికాదని,మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సమయంలో ట్రాఫిక్ కోన్‌తో మంత్రి కాన్వాయ్ పై దాడికి పాల్పడిన ఘనత బాల్క సుమన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు.మంత్రి పై నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గోపతి బానేష్, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, మాజీ చైర్‌పర్సన్ జంగం కళ, మాజీ కౌన్సిలర్ పనాస రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో తల్లాడలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..



తల్లాడ, మే 11 (తెలంగాణ వాణి) : ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం తల్లాడలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షులు నున్న నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జూనియర్ ఎన్టీఆర్ యువసేన తల్లాడ మండల అధ్యక్షులు నారపోగు విజయ్ ఆధ్వర్యంలో తల్లాడ ప్రాథమిక ఆరోగ్య హాస్పిటల్, బస్టాండ్ సెంటర్ లలో ప్రయాణికులకు ఈ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తొలుత హాస్పటల్లో ఈ కార్యక్రమాన్ని మండల వైద్య అధికారి ప్రత్యూష ప్రారంభించారు. అనంతరం పట్టణంలో ప్రజలకు వాటిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం ఈనెల 20న ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా ముందస్తుగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండు మూడు రోజుల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దారెల్లి తిమోతి, కంట్రోలర్ లాలయ్య, తెదేపా నాయకులు నారపోగు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రేగళ్ల శ్రీనివాసరావు, అజయ్, గంగా, కంత్రి (రాజేష్), తదితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్ ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా కోఆర్డినేటర్ శ్రీ బండి శ్రీనివాస్



కొత్తగూడెం (తెలంగాణ వాణి) పాలీసెట్ 2026 నిర్వహణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారని జిల్లా కోఆర్డినేటర్ శ్రీ బండి శ్రీనివాస్ గారు తెలియచేసారు జిల్లా వ్యాప్తంగా 3352 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానుండగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 7 భద్రాచలం లో 2 మరియు మణుగూరులో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఈ నెల 13 న ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 1:30 ని.ల వరకు నిర్వహించనున్నారు. విద్యార్థులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మరియు ఉదయం 11 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్య మైన అభ్యర్థిని పరీక్ష వ్రాయడానికి అనుమతించబడదు. ఈ పరీక్షకు హాజరయ్యే అభర్థులు ఎదీ పెన్సిల్, ఈరెసర్, షార్పెనర్ బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ మరియు పరీక్ష హాల్టికెట్ తప్పని సరిగా తమతో తీసుకు రావాలని సూచించారు. ఏవిధమైన ఎలక్ట్రానిక్ వస్తువులు, క్యాలిక్యులేటర్లు బ్లూ టూత్ వంటి పరికరములు ఎలక్ట్రానిక్ వాచీ వంటివి పరీక్ష కేంద్రం లోనికి అనుమతించ బడవని తెలియ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సింగరేణి విమెన్ డిగ్రీ కళాశాల లో 500 వా = ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో 240 ఛఖ౯డదీచీ గౌడ్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 227, అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ వేపలగడ్డలో 261, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పాలోంచ లో 400 గవర్నమెంట్ హైస్కూల్ లో 240, సింగరేణి హైస్కూల్ లో 201 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. భద్రాచలం పట్టణంలో గవర్మెంట్ డిగ్రీ కళాశాల (అటానమస్) లో 386, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సైన్స్ బ్లాక్ లో 360, మంది విద్యార్థులు హాజరు కానున్నారు అని తెలియచేసారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మంత్రి అడ్లూరి

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

## హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి..



జగిత్యాల/ బుగ్గారం 11 మే (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం రోజున పర్యటిస్తూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ బుగ్గారం, గోపులాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొలుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్ర యాజమాన్యం రైతులు కనుగుణంగా ఉండాలని ఆర్డర్ వేశారు. రైతులను ఎవరైనా ఇబ్బంది చేస్తే వారిపై కఠిన చర్య తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా కాంటలు పూర్తయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలంటూ మంత్రి ఆదేశించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి వడ్ల కొనుగోలు వేగవంతం అయ్యే విధంగా చూడాలని మంత్రి సూచించారు.బుగ్గారం మండల కేంద్రంలో అదనపు ధాన్యం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు మంత్రిని కోరగా, అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గోపులాపూర్ గ్రామంలో రైతులు యూరియా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడిన మంత్రి ఖరీఫ్ సీజన్ వరకు గోపులాపూర్ రైతులకు యూరియా పాయింట్ అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు

# ఆహార భద్రత నాణ్యత ప్రమాణాలు పాటించాలి: జిల్లా కలెక్టర్



మంచిర్యాల మే 11 (తెలంగాణ వాణి) జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల ఎ సి పి ప్రకాష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసు రామ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మహేష్ లతో కలిసి ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతి నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల క్రింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ ద్వారా సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం తర్వాత అంగన్వాడీలలో ఆహార నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత త్రైమాసికంలో మొత్తంగా 4 కేసులు నమోదు కాబడి 95 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఆహార భద్రత విషయంలో తప్పులను పునరావృతం చేస్తే ఆహార సంబంధిత లైసెన్స్ క్యాన్సల్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష



వనపర్తి : మే 11, వనపర్తి (తెలంగాణ వాణి ప్రతినిధి): రైతులు పండించిన వడ్లను అమ్మడానికి రైతులు ఎవరిని బతిమాలాల్సిన అవసరం లేదనీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పండించిన మొత్తం ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు పూర్తి భరోసా కల్పిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో యాసంగి సీజన్‌కు సంబంధించిన వరి, మొక్కజొన్న కొనుగోళ్లపై వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించి, అన్నదాతల శ్రేయస్సును కాపాడటమే రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు, కొనుగోలుదారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించాలని, ఎక్కడా పారదర్శకత లోపించకూడదని ఆదేశించారు. రైతు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, కొనుగోలు ప్రక్రియలో ఎవరూ ఎవరినీ బతిమాలుకునే పరిస్థితి రాకూడదని హితవు పలికారు. కొనుగోలు కేంద్రంలోనే నిబంధనల ప్రకారం వడ్లు నాణ్యత చూసుకొని తూకం చేసి రైతుకు అక్కడే రశీదు ఇచ్చేయాలని అంతే తప్ప రైతు లారీ వెంబడి మిల్లుకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.వడ్లు నాణ్యతను బట్టి తరుగు తాలు కొనుగోలు కేంద్రంలోనే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ లారీ మిల్లుకు వచ్చిన తర్వాత తరుగు అనే మాట మాట్లాడకుండా వడ్లు దించుకోవాలని మిల్లర్లను ఆదేశించారు.రైతులు నాణ్యమైన వడ్లు ఇవ్వడం లేదని, ఇచ్చిన ధాన్యం మిల్లు ఆడించి ఎఫ్.సి.ఐ.కి క్వింటాలుకు 68 కిలోల చొప్పున తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని, నాణ్యమైన వడ్లు ఇవ్వకపోవడం వల్ల మిల్లర్లు నష్టపోతున్నారని మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి ఎఫ్.సి.ఐ.కి ఇచ్చే 68 కిలోల బియ్యంలో నూకలు, సరిగ్గా గింజలు నిండనివి, ఇతరత్రా కలుపుకొని దాదాపు 23 శాతం ఉంటుందని అందువల్ల మిల్లర్లు నష్టపోయే అవకాశమే లేదని, రైతులకు సహకరించి వారిని ఇబ్బంది పెట్టవద్దని కోరారు.వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఐ.కే.పి.,లేదా సహకార సంఘం కొనుగోలు కేంద్రాల వద్ద తాలు, తేమ, చెత్త అన్ని చూసి వడ్లు తూకం వేస్తారని, లారీ ఎక్కించిన తర్వాత గోదాం వద్ద, మిల్లు వద్ద 4-6 కిలోల తరుగు తీస్తాం అని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని, ఆ హక్కు ఎవరిచ్చారని గోదాం సిబ్బందిని, మిల్లర్లను ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు సకాలంలో కొనుగోలు చేయాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం తో పాటు ప్రజా ప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. అందుకే జిల్లా యంత్రాంగం కమిటీ ఏర్పాటు చేసుకొని రాబోయే 10-12 రోజులు ధాన్యం కొనుగోలు పైనే దృష్టి సారించాలని కోరారు. మిల్లులో ధాన్యం దించుకోవడం లేదా లోడ్ చేయడంలో హమాలీల ఆవశ్యకత చాలా ఉంటుందని, జిల్లాలో ఉన్న మొత్తం హమాలీలు ఎంతమంది ఉన్నారు, రిజిస్టర్ చేసుకున్న వారి వివరాలు తీసుకొని అందరిని ధాన్యం కొనుగోలులో కేటాయించాలని కలెక్టర్ ను సూచించారు. మిల్లర్లు సైతం రైతుల పట్ల పెద్ద మనసు చేసుకొని రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా వడ్లు దించుకోవాలని కోరారు. దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ఆబ్కారీ శాఖ మంత్రి జిల్లాలో సమీక్ష నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్వయంగా రైతు బిడ్డ అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ ఆదేశాలు ఇస్తున్నారని వెల్లడించారు. వడ్లు కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ రోజులు ఉంచడం వల్ల సాధారణ 14 శాతం తేమ కంటే మరింత తగ్గిపోయి లేదా అకాల వర్షాలు పడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అందువల్ల మిల్లర్లు పెద్ద మనసు చేసుకొని వచ్చిన లారీలను తక్షణమే దించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో సుమారు 2.5 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందని ఇప్పటివరకు దాదాపు 1.20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినట్లు తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మిగిలిన వాటిని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసేందుకు రోజుకు పది వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. మిల్లుకు పంపిన ధాన్యం లారీల నుండి ధాన్యం దించుకోవడంలో మిల్లర్లు తరుగు పేరుతో కొంత ఇబ్బందులు పెడుతున్నారని అందువల్ల ప్రతి మిల్లుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలియజేశారు. మిల్లులో త్వరగా వడ్లు దించుకోకపోవడం వల్ల ట్రాన్స్పోర్ట్ సమస్య సైతం ఏర్పడుతుందని తెలియజేశారు. రానున్న 10-12 రోజుల్లో రైతులు పండించిన మొత్తం వడ్లు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ , మార్కెట్ కమిట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, సివిల్ సప్లైస్ అధికారులు, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులు, రైస్ మిల్లుల ప్రతినిధులు, వడ్లు కొనుగోలు కేంద్రాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్ లో మూత్రశాలల ప్రారంభం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 11 (తెలంగాణ వాణి) కోరుట్ల నియోజక వర్గం మల్లాపూర్ మండలం మొగిలి పేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలను సోమవారం స్థానిక సర్పంచ్ గోల్కొండ కళ రమేష్ లతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కళ రమేష్,మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, పంచాయతీ రాజ్ సహాయక ఇంజనీర్ రాఘసుధ,గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతడుపుల నర్సయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు జలపతి రెడ్డి,మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి,నల్ల రాజన్న, లక్పతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్‌లో ఈ నెల 15న

## మెగా జాబ్ డ్రైవ్: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఉట్నూర్, మే 11( తెలంగాణ వాణి) జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 15వ తేదీన ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా భారీ మెగా జాబ్ డ్రైవ్-2026 నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్ డ్రైవ్-2026’ కు సంబంధించిన పోస్టర్ ను ఆయన అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లా యంత్రాంగం, ఐటిడిఎ ఉట్నూర్ సహకారంతో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఉపాధి మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో టెక్ మహీంద్రా, హెటెరో, అపోలో ఫార్మసీ, ముత్తూట్ ఫైనాన్స్, స్టార్టెక్ వంటి సుమారు 20కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని వారు పేర్కొన్నారు. ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్.ఆర్, ఫార్మసీ విభాగాల్లో వందలాది ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులందరూ ఈ అవకాశానికి అర్హులని, ఎంపికైన వారికి స్థానిక ప్రాంతాలతో పాటు ఇతర ప్రధాన నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీన (శుక్రవారం) ఉదయం 10 గంటలకు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హాజరుకావాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, ఇతర సమాచారం కోసం 9989717139, 9494559027, 9553141962 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలి

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించి న్యాయం చేయాలి
- ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్



కొత్తగూడెం మే 11 (తెలంగాణ వాణి) కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కుమారుడిపై వచ్చిన పోక్సో కేసులో నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కుమారుడు మైనర్ బాలికపై అకృత్యానికి పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదు చేసినా, ప్రభుత్వం కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ సామాన్యులకు ఒక నీతి, రాజకీయ నేతలకు ఒక నీతి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని, నిందితుడికి శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, ఉపాధ్యక్షులు కోరిమి సంజయ్, నాయకులు మహేష్, స్పందన, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు యువత కోసం "ఫ్యూచర్ రెడీ యూత్" కెరీర్ మార్గదర్శక కార్యక్రమం

కొత్తగూడెం (తెలంగాణ వాణి) యువతలో కెరీర్ అవగాహన, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ సిద్ధత పెంపొందించేందుకు వివేకానంద యువ కేంద్రం ఆధ్వర్యంలో "ఫ్యూచర్ రెడీ యూత్" పేరుతో ప్రత్యేక ఉచిత కెరీర్ మార్గదర్శక కార్యక్రమం నిర్వహించనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో నిర్వాహకులు తెలిపారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు, ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన యువత, నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్య అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేగాక స్వయం ఉపాధి, ఇంట్రెప్రెనేర్షిప్ పై సమగ్ర అవగాహన కల్పించబడనుందని వివరించారు.

అలాగే రిజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉద్యోగ వెబ్‌సైట్ల వినియోగం, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై కూడా ఉపయోగకరమైన సూచనలు అందించబడతాయని తెలిపారు. యూపీఎస్సీ, ఎస్ఎస్సి, బ్యాంకింగ్, గ్రూప్స్, రైల్వే, డిఫెన్స్ వంటి పోటీ పరీక్షలపై ప్రాథమిక అవగాహనతో పాటు ఉచిత ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, ప్రభుత్వ విద్యా వనరులపై సమాచారం కూడా అందించనున్నట్లు తెలిపారు. రేపు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు కొత్తగూడెం బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న వివేకానంద యువ కేంద్రంలో నిర్వహించబడుతుంది వివరించారు. కార్యక్రమంలో 90 నిమిషాల ప్రధాన సెషన్ అనంతరం ప్రశ్నలు, సమాధానాల కార్యక్రమం కూడా ఉంటుందని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమానికి యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.మరిన్ని వివరాల కోసం న్యాయవాది, వివేకానంద కేంద్రం జనరల్ సెక్రెటరీ పాతూరి పాండురంగ విటల్ ఫోన్ నెంబర్ 9396939495 కు ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు నని నిర్వాహకులు తమ ప్రకటనలు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు

**మందుబాబులకు ఎస్సై లెనిన్ తీవ్ర హెచ్చరిక**




బాలానగర్ మే 11 (తెలంగాణ వాణి ప్రతినిది ) బాలానగర్ మండలంలోని 37 గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లెనిన్ సోమవారం హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, లకు సెలవులు ఉన్న ఉన్నాయి అని మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు, పశు వైద్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణల్లో యువత మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వేసవి కాలంలో ఇటీవల కొంతమంది యువకులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద మద్యం సేవించి, ఖాళీ సీసాలు పగులగొట్టి వెళ్లిపోతున్నారని, దీంతో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తప్పు చేసిన వారెవరైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రి 9 గంటల తర్వాత అవసరం లేకుండా బయటకు పంపవద్దని సూచించారు. మద్యం సేవించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని ఎస్సై లెనిన్ తెలిపారు.

# విద్యా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

- పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్





జూలూరుపాడు మే11 ( తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు సోమవారం జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జూలూరుపాడు మండలంలో విస్తృతంగా పర్యటించి పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడంతో పాటు పలు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. పడమట నర్సాపురం గ్రామపంచాయతీ పరిధి లోని దండు మిట్ట తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో చేపట్టనున్న బాలుర మరుగుదొడ్ల నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి, ఉప సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి గుంత తవ్వి పనులను ప్రారంభించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్య అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం పాపకొల్లు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అక్కడ చేపట్టనున్న ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు శిబిరాల్లో చురుకుగా పాల్గొంటూ కొత్త విషయాలు నేర్చుకోవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని పూజితను జిల్లా కలెక్టర్ అభినందించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. అనంతరం జూలూరుపాడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు వేసవి శిబిరంలో విద్యార్థులకు మ్యూజిక్, డాన్స్, పెయింటింగ్, కంప్యూటర్ స్కిల్స్, బేసిక్ కోడింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, క్రీడలు, యోగా తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థుల సంఖ్య, నిర్వహణ విధానం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యతో పాటు కళలు, క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభా వికాసం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, విద్యా వారోత్సవాల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ అజయ్, ఎంఈఓ జుంకీలాల్, ఎంపీ ఓ తులసీరామ్ తోపాటు సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, ప్రధానోపాధ్యాయులు

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

- పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి
- కార్పొరేట్ శక్తుల కోసమే సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారు
- ధరలు తగ్గించకుంటే ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాం
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్



కొత్తగూడెం (తెలంగాణ వాణి) ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర ధరలను అరికట్టడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ విమర్శించారు.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ సోమవారం కొత్తగూడెం పట్టణంలోని రామాటాకీస్ రోడ్డులో సంఘం ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చడమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాగానే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని ఆరోపించారు.

ఇంధన ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు భారంగా మారాయని పేర్కొన్నారు. తక్షణమే ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని, పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే ఖయ్యుమ్, పట్టణ నాయకులు మజ్జిగ రణధీర్, జావీద్, కోచెర్ల రాకేష్, రసూల్, యాకుబ్, కొయ్యడ రవి, అజయ్, వినయ్, సంజయ్, విజయ్

# గురుకుల కాంట్రాక్ట్ వ్యవస్థలో జిఓ నెంబర్-17రద్దు చేయాలి అని డిమాండ్.



వైరా, మే 11 (తెలంగాణ వాణి) ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ముశీదు నిరసన కార్యక్రమం చేపట్టి కలెక్టర్ కి జాయింట్ కలెక్టర్ కి మెమొరాండం అందించడం జరిగింది . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17ను తీసుకువచ్చి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యా సంస్థలలో అవకాశం లేకుండా చేస్తూ అనేక ఇబ్బందులు గురిచేస్తుందని పేర్కొంటూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందవలసిన వాటను వాళ్లకు కేటాయించకుండా గుజరాత్ రాష్ట్రంలోని మఫ్ఫత్ లాల్ కంపెనీకి లోపాయికారంగా టెండర్లను అంట పెడుతూ మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జీవో నంబర్ 17 ను వెంటనే రద్దు పరిచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు టెండర్లలో అవకాశం కల్పించాలని కోరారు.

చేవెళ్ల .కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు అదే విధంగా తెలాంగాణ రాష్ట్రశీకు



చెందిన నాయకులకు మాత్రమే టెండర్ ఇవ్వాలని గత ప్రభుత్వం మాదిరిగానే టెండర్లను కొనసాగించాలని డిమాండ్ చేసారు. స్థానికవాళ్ళకే క్రాంట్రక్ట్ లు ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి చూపెట్టినట్టి అవుతుంది అని అన్నారు. లేనిపక్షంలోని ప్రజా సంఘాలను నాయకులను, అందరిని కలుపుకొని దశలవారీగా పెద్ద ఎత్తున ఈ జరుగుతున్న కుట్రలపై అన్యాయంపై ప్రజలకు వివరించి ఉద్యమం చేస్తావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అసోసియేన్ నాయకులు దారా చిరంజీవి, రత్తయ్య, సుధాకర్,ఉదయ్ వారియర్,మేకల హనుమంతరావు,గొపాల రావు, జయరాజు, లలయ్య, రత్నాకర్, వై వెంకటేశ్వర్లు, రాజు, మధు, రాజేష్, సంతోష్, సురేష్, బాలరాజు,పుల్లయ్య, నర్సయ్య,జర్పుల ప్రసాద్,మేకల క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వాజేడు నాగారం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యా వారోత్సవాలకు శ్రీకారం




వాజేడు, మే 11( తెలంగాణ వాణి ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "ఎడ్యుకేషన్ వీక్" కార్యక్రమాలు సోమవారం వాజేడు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. మే 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, ప్రయోగశాలలు మరియు మరుగుదొడ్లను ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కలిసి శుభ్రపరిచారు.అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఏడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల రోజువారీ డాక్యుమెంటేషన్ తయారుచేసి సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మే 13వ తేదీన జిల్లాస్థాయిలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోదే బోయిన స్వరూప, మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికకు నా కొడుక్కి ఎలాంటి సంబంధం లేదని

# అమ్మవారి సాక్షి గా ప్రమాణం చేస్తావా

### బండి సంజయ్ కు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సవాల్






కరీంనగర్ టౌన్ మే 11 (తెలంగాణ వాణి) మహాశక్తి ఆలయం లోని అమ్మవార్ల సాక్షిగా మైనర్ బాలికకు నా కొడుక్కిఎలాంటి సంభంధం లేదని ప్రమాణం చేయగలవా బండి సంజయ్ అని సవాల్ విసిరారు కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్. కరీంనగర్ జిల్లా కేంద్రం లోనీ సోమవారం తెలంగాణ చౌక్ లో బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరత్ ను పొక్సో కేసులో వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ బారాసా శ్రేణులతో కలసి వారు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.సంజయ్ డౌన్ డౌన్ అంటూ నినదించారు.కళ్ళు మూసుకొని ఉన్న మోడీ, నోటికి వేలు అడ్డం ఉంచి మౌనంగా ఉన్న రాహుల్ గాంధీ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లు ఉన్న ప్లకార్డులను వారు ప్రదర్శించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లా డుతూమైనర్ బాలిక విష యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సహాయం చేస్తున్నట్లు అనిపిస్తుందనీ వారు ఆరోపించారు.తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీ యం అన్నారు.కేంద్ర మంత్రి పదవికి,ఇటు ఎంపీ కి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలని బండి సంజయ్ కి సవాల్ విసిరారు. అదేవిధంగా బండి సాయి భగీరత్ ను వెంటనే పొక్సో కేసులో అరెస్ట్ చేయాలనీ లేని పక్షంలో.మైనర్ బాలికకు న్యాయం జరిగేంతవరకు బారసా పార్టీ పోరాడుతుంద ని స్పష్టం చేసారు.ఈ కార్యక్ర మంలో పొన్నం అనిల్ తో పాటు.మీర్ షౌకత్ అలీ,నార దాసు వసంత రావు బొంకూరి మోహన్,అన్వేష్,రవి నాయక్,సైఫ్,నయీం,సతీష్ దినేష్ రవి గౌడ్,గోడిషాల పావని గౌడ్,బత్తిని కీర్తి లతా గౌడ్ రుద్ర రాధ అజంతా, హిమబిందు,శ్రీలత,రాజ మణి,రేణుక,అరుణ పలు వురు బారసా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టాటా మ్యాజిక్ ను ఢీకొన్న డీసీఎం

### స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు



మంగపేట, మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి) ములుగు జిల్లా మంగపేట మండలం బోరు నర్సాపురం గ్రామంలో సోమవారం టాటా మ్యాజిక్ ని డీసీఎం ఢీ కొట్టడంతో పాయం స్రవంతి అనే మహిళకు గాయాలు అయ్యాయి. ఆంజనేయుల స్వామి ఆలయం సమీపంలో మణుగూరు వెళ్తున్న టాటా మ్యాజిక్ ని ఏటూరునాగారం వైపు వెళ్తున్న డీసీఎం ఎదురుగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో టాటా మ్యాజిక్ లో ప్రయాణిస్తున్న వాజేడు మండలం ప్రగళ్ళపల్లి గ్రామానికి చెందిన పాయం స్రవంతి తలకు గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న మంగపేట 108 అంబులెన్స్ ఈఎంటి ఎడ్ల నరేష్, పైలట్ రాజేశ్వర్ గాయపడిన పాయం స్రవంతిని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.

# ఏరియా వర్క్ షాప్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### వర్క్ షాప్ డిజిఎం జే.క్రిస్టోఫర్ ను కలిసిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గల వర్క్ షాప్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ కోరారు. సోమవారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ నాయకులతో కలిసి ఏరియా వర్క్ షాప్ లో ఉన్న సమస్యలపై డీ.జీ.ఎం. జె. క్రిస్టఫర్ ను కలిసి వివరించడం జరిగింది. ముఖ్యంగా వర్క్ షాప్ నందు టెక్నీషియన్స్ రిటైర్మెంట్, అయినందున ఎలక్ట్రిషన్, ఫిట్టర్స్ లను త్వరగా ఫుల్ ఫిల్ చేయాలని కోరారు. ముఖ్యంగా జేవిఆర్ఓసి నుండి పంపులు, సీఎస్పీ నుండి వచ్చే గేర్ బాక్సు మోటర్లు రిపేర్ కు సంబంధించి వర్క్ షాప్ కు తీసుకొచ్చి రిపేర్ చేయడం జరుగుతుందని వివరించారు .అలాగే బంకర్లు రిపేర్ చేయడానికి కొత్తగూడెం నుండి సత్తుపల్లి కి ఫ్యాబ్రికేషన్ నుండి వెళ్లి రిపేర్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వీకే కోల్ మైన్, పీవీకే, సివిల్ డిపార్ట్మెంట్ నుండి అనేక పంపులు మోటర్లు రిపేర్ చేసి ఇన్ టైంలో ఇవ్వడం జరుగుతుందని వివరించారు. కావున దీనిని దృష్టిలో ఉంచుకొని, వర్క్ షాప్ నందు పంప్ సెక్షన్, మిషన్ సెక్షన్, ఎలక్ట్రికల్ ఇండోర్ సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్ నందు ప్లేడే లు పెంచే విధంగా చూడాలని కోరారు. స్టోర్స్ సంబంధించిన వర్క్ చేయడానికి ఒక క్లర్క్ ను భర్తీ చేయాలని, వర్క్ షాప్ నందు మ్యాన్ పవర్ పెంచే విధంగా చూడాలని సూచించారు.వర్క్ షాప్ ఉద్యోగులకు సీఎం పీఎఫ్ లెక్కల స్లిప్స్ త్వరగా ఇచ్చే విధంగ చూడాలని కోరారు.వర్క్ షాప్ బ్యాక్ షిఫ్ట్లో చేసే టెక్నీషియన్ మరియు జనరల్ అసిస్టెంట్లకు రానున్నది వర్షకాలం కావున రేన్ కోట్లు (ప్యాంట్ షర్ట్)టైపు ఇచ్చే విధంగా చూడాలన్నారు. వర్క్ షాప్ నందు ఎం.వి డ్రైవర్లకు లెదర్ షూ ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ డి.జి.ఎం, కు ఐఎన్టీయూసీ యూనియన్ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరడం జరిగింది. దీంతో డీజీఎం సానుకూలుగా స్పందించి పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇంజనీర్ టి. అనిల్, ఫిట్ కార్యదర్శి ఎండి. సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి మెంగని అశోక్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలా షులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థల వివాదంతో మనస్థాపం: హోంగార్డు ఆత్మహత్య





దోమ,మే11: (తెలంగాణ వాణి ప్రతినిది) ఇంటి ప్లాట్ విషయంలో తలెత్తిన గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మనస్థాపానికి గురైన ఓ హోంగార్డు తన పొలంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం కలకలం రేపింది.కాగ బాస్పల్లి గ్రామానికి చెందిన తలారి వెంకటయ్య (47) వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని తన ఇంటి వెనుక ఉన్న 60 గజాల స్థలాన్ని సుమారు 40 ఏళ్ల క్రితమే వెంకటయ్య తండ్రి, అదే గ్రామానికి చెందిన కుందేళ చంద్రయ్య వద్ద కొనుగోలు చేశారు. అయితే, ఆ స్థలం ఇప్పటివరకు ఖాళీగానే ఉంది.

**- ఘర్షణకు దారితీసిన ఫెన్సింగ్**

ఇటీవల ఆ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునేందుకు వెంకటయ్య కడ్డీలు పాతడానికి వెళ్లారు. ఆ సమయంలో చంద్రయ్య మనుమడు కుందేళ మల్లేశ్ అక్కడకు చేరుకుని, ఆ స్థలం తమదేనంటూ గొడవకు దిగాడు. వెంకటయ్య పాతిన కడ్డీలను మల్లేశ్ విరగ్గొట్టడంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురైన వెంకటయ్య, తన పొలంలో చెట్టుకు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ అనంతయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య విజయలక్ష్మి, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు నిందితుడు కుందేళ మల్లేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వసంత్ జాదవ్ తెలిపారు.

# వైఆర్ నాయుడు (డిష్ నాయుడు) ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు




పాల్వంచ (తెలంగాణ వాణి) బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వైఆర్ నాయుడు (డిష్ నాయుడు) ఇటీవల మోకాలు సర్జరీ చేయించుకొని ఇంటికి తిరిగి వచ్చిన సందర్భంగా వారి నివాసం వద్దకు వెళ్లిన బిఆర్ఎస్ పాల్వంచ పట్టణ మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల, యువ నాయకులు వాసుమల్ల గౌతమ్ ఆయన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని నాయుడు త్వరగా కోలుకోవాలని మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు.

# సైన్స్ ల్యాబ్ లతో శాస్త్రీయ విజ్ఞానం పెంపు

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



తిమ్మాపూర్ మే 11 (తెలంగాణ వాణి) ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమ వారం తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్ ల వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించవచ్చన్నారు. విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం సంతోషక రమని ఆయన పేర్కొన్నారు. బాలయ్యపల్లిలో అనంతరం బాలయ్యపల్లి గ్రామంలో వీవో భవన నిర్మాణ పనులకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు, గ్రామస్థాయి కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడు తుందని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్ర మాలు,ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఈ తరహా కేంద్రాలు ఉపయోగపడతా యని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర,తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారి శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్,లక్ష్మిదేవిపల్లి, గొల్లపల్లి,జూగుండ్ల గ్రామాల సర్పంచులు నీలం చంద్రారెడ్డి, ఎం.స్వరూప–తిరుపతి,పురం శ్వేత–కిరణ్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు,రెడ్డిగాని రాజు,రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## 'వారణాసి' లేటెస్ట్ షెడ్యూల్

# మళ్లీ మొదలైంది

### – సెట్స్ పై ప్రియాంక చోప్రా!

సూపర్‌స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'వారణాసి'పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో నటిస్తున్న గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా తాజా షెడ్యూల్ లో షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. "వారణాసి, హియర్ వి గో!" అనే క్యాప్షన్‌తో ఆమె ఒక ఫోటోను పోస్ట్ చేయడంతో, కొత్త షెడ్యూల్ ప్రారంభమైనట్లు అధికారికంగా వెల్లడైంది. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో నీటి కొరత కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయిన షూటింగ్‌ను ఇప్పుడు పునఃప్రారంభించారు. తాజా అప్‌డేట్‌తో ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమాలో మహేష్ బాబు సరసన ప్రియాంక చోప్రా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరితో పాటు మాధవన్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటులు కూడా ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్.ఎస్. కార్తికేయ, కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 2027 ఏప్రిల్ 7న ఈ సినిమాను విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

# యథార్థ సంఘటనల దూరదర్శిని

సువిక్షిత్, గీతికా రతన్ జంటగా యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఫీల్‌గుడ్ లవ్ డ్రామా 'దూరదర్శిని'. 'కలిపింది ఇద్దరిని' అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. ఎం.జయశంకర్‌రెడ్డి, పాటిమీది సంతోష్ నిర్మాతలు. ఈ నెల 15న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, పల్లెటూరిలో విహరించిన అనుభూతిని కలిగించే ఫీల్‌గుడ్ సినిమా ఇదని, మనసులకు హత్తుకునేలా, యువతకు, సమాజానికి నచ్చేలా సినిమా ఉంటుందని, 90ల నాటి గోల్డెన్ డేస్‌ని గుర్తు చేసే సినిమా ఇదని, పతాక సన్నివేశాలు ఆలోచింపజేస్తాయని దర్శకుడు కార్తికేయ కొమ్మి అన్నారు. 'అరుణాచల గిరిప్రదక్షిణ చేస్తున్నప్పుడు ఓ పెద్దాయన బిక్షాటన చేస్తూ కనిపించాడు. సొంత కొడుకు వల్లే ఆయన బిక్షాటన చేస్తున్నట్టు ఆయన మాటల్లో తెలిసింది. అసలు కొడుకు వల్ల బిక్షాటన చేయాల్సిన పరిస్థితి ఆయనకెందుకు వచ్చింది అనేదే ఈ కథ. ఈ సినిమా చూసి, కన్నీరు పెట్టనివారుండరు. అందుకే టికెట్‌తో పాటు ఖర్చీఫ్ కూడా ఇస్తున్నాం' అని హీరో సువిక్షిత్ చెప్పారు.



# 'బ్యాచ్ మేట్స్' సిరీస్ రివ్యూ!

కాలేజ్ నేపథ్యంతో కూడిన కంటెంట్ తో గతంలో చాలానే సిరీస్ లు వచ్చాయి. అలాగే ఇప్పుడు మరో సిరీస్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సిరీస్ పేరే 'బ్యాచ్ మేట్స్'. శ్రీహర్ష శెట్టి దర్శకత్వం వహించిన ఈ సిరీస్, ఏప్రిల్ 30వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో మొదలైంది. ముందుగా 4 ఎపిసోడ్స్ ను స్ట్రీమింగ్ కి తీసుకొచ్చారు. ప్రతి గురువారం కొత్త ఎపిసోడ్స్ వదులుతూ వెళుతున్నారు. ప్రస్తుతం 8 ఎపిసోడ్స్ అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ లోని ఒక ఇంజనీరింగ్ కాలేజ్ లో సిద్ధార్థ్ .. మహేశ్ .. సంహిత .. గోల్డీ కొత్తగా జాయిన్ అవుతారు. సిద్ధార్థ్ తల్లి మాలారెడ్డి (భావన) ఒక డాక్టర్. కెరియర్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండమని ఆమె సిద్ధార్థ్ కి పదే పదే చెబుతూ ఉంటుంది. ఇంట్లో ఒక ఆత్మీయ పూర్వకమైన వాతావరణం లేకపోవడం, సిద్ధార్థ్ కి అసంతృప్తిని కలిగిస్తూ ఉంటుంది. కాలేజ్ లో స్నేహతుల కారణంగా అతను ఆ బాధను మరిచిపోతుంటాడు. కాలేజ్ లో సుహాస్ కి అంతా భయపడుతుంటారు. అతను సీనియర్ అని మాత్రమే కాదు, డీన్ కొడుకు కావడం మరో కారణం. కాలేజ్ లో రౌడీయిజం చెలాయిస్తూ అతను కాలక్షేపం చేస్తుంటాడు. సిద్ధార్ బ్యాచ్ కాలేజ్ లో చేరిన తొలి రోజులలోనే సుహాస్ తో గొడవ జరుగుతుంది. అప్పటి నుంచి అతను ఈ బ్యాచ్ ను టార్గెట్ చేస్తూ వేధిస్తుంటాడు. తన కారణంగా సంహిత .. గోల్డీ ఇబ్బంది పడుతుండటంతో, తమని వదిలేయమని సుహాస్ ను సిద్ధార్థ్ కోరతాడు. కాలేజ్ స్టాఫ్ రూమ్ లో .. ఫలానా ర్యాక్ లో ఉన్న ఒక కవర్ తీసుకొచ్చి తనకి ఇస్తే ఇక వాళ్ల జోలికి రానని సుహాస్ అంటాడు. తన బ్యాచ్ తో కలిసి ఒక రాత్రివేళ కాలేజ్ స్టాఫ్ రూమ్ లోకి వెళ్లిన సిద్ధార్థ్ ఆ కవర్ ను చేజిక్కించుకుంటాడు. ఆ కవర్లో మరునాడు జరగవలసిన ఎగ్జామ్ కి సంబంధించిన క్వశ్చన్ పేపర్స్ ఉంటాయి. ఆ తరువాత ఏం జరుగుతుంది? సిద్ధార్థ్ బ్యాచ్ ఎలాంటి పరిణామాలను ఫేస్ చేయవలసి వస్తుంది? అనేది మిగతా కథ. ఎక్కడెక్కడి నుంచో సిటీకి వచ్చి ఇంజనీరింగ్ కాలేజ్ లలో చేరేవాళ్లు ఉంటారు. రకరకాల ఫ్యామిలీ నేపథ్యాల నుంచి వచ్చిన స్టూడెంట్స్ పై ఆ ప్రభావం కనిపిస్తూ ఉంటుంది. చదువుకోవడం కోసం వచ్చిన స్టూడెంట్స్ కొందరైతే .. వాళ్లను చెడగొట్టడం కోసమే వచ్చినట్టుగా కనిపించేవారు మరికొందరు. ప్రేమ పేరుతో పెడతోవ పట్టేవారు కొందరైతే, అమాయకత్వం కారణంగా ఆవేదన చెందేవారు మరికొందరు. ఇక డబ్బు – అధికారం ఉన్నవారికి వత్తాసు పలికే యాజమాన్యం మరొకవైపు. ఇలా ఒక వైపున స్టూడెంట్స్ .. మరో వైపున యాజమాన్యం ధోరణి చుట్టూ అల్లుకున్న కథ ఇది. ఈ కథలో ఎక్కువ భాగం ఇంజనీరింగ్ కాలేజ్ చుట్టూ తిరుగుతుంది. మధ్యమధ్యలో ఆయా స్టూడెంట్స్ ఫ్యామిలీ నేపథ్యాలను టచ్ చేస్తూ వెళ్లారు. అటు ఇంటి దగ్గర గానీ .. ఇటు కాలేజ్ లో గాని ఒక సరైన వాతావరణం లేనప్పుడు స్టూడెంట్స్ ఎలాంటి అయోమయానికి



లోనవుతారు? అనే విషయాన్ని ఆవిష్కరించడానికి తమవంతు ప్రయత్నం చేశారు. కాలేజ్ లలో సీనియర్స్ ధోరణి ఎలా ఉంటుంది? కొత్తగా వచ్చిన స్టూడెంట్స్ పట్ల వాళ్లు ఎలా ప్రవర్తిస్తారు? ర్యాగింగ్ కారణంగా స్టుడెంట్స్ ఎలాంటి ఇబ్బందులు పడుతుంటారు? అనే విషయాలను ప్రెజెంట్ చేసిన విధానం బాగుంది. అలాగే యాజమాన్యం ఎవరికో కొమ్ము కాయడానికి ప్రయత్నించడం వలన, మిగతా స్టూడెంట్స్ జీవితాలు ఎలా 'బలి' అవుతాయనే విషయాన్ని ఆవిష్కరించారు. అయితే ఈ 8 ఎపిసోడ్స్ లోని కథవరకూ చూసుకుంటే, చాలా కాలంగా చూస్తూ వచ్చిన సన్నివేశాలే మళ్లీ మనకళ్ల ముందు కదులుతున్నట్టుగా అనిపిస్తుంది. లవ్ .. ఫ్రెండ్షిప్ కి సంబంధించిన సన్నివేశాలు కూడా చాలా నీరసంగా కొనసాగుతాయి. అలాగే కాలేజ్ రౌడీయిజం కూడా అంత ఎఫెక్టివ్ గా ఏమీ అనిపించదు. ఇక కామెడీ నవ్వించకపోగా కాస్త ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. 8 ఎపిసోడ్స్ మొత్తంగా చూసుకుంటే, చెప్పిన కథ చాలా తక్కువ. గతంలో చూసిన సన్నివేశాలని తిరగేసి మరగేసి సాగదీస్తూ వెళ్లారు. లవ్ .. కామెడీ .. ఫ్రెండ్షిప్ .. ఎమోషన్స్ ఏవీ కూడా కనెక్ట్ కాలేకపోయాయి. ఆర్టిస్టుల నటన కూడా అంతంత మాత్రంగానే అనిపిస్తుంది. ఆ పాత్రల ద్వారా ప్రేక్షకులను కథలోకి తీసుకుని వెళ్లలేకపోయారు.

సంభాషణలు కూడా చాలా పేలవంగా అనిపిస్తాయి. కృతకంగా అనిపించే సన్నివేశాలు, ఆడియన్స్ ను కథలో భాగం కాకుండా చేస్తుంటాయి. కథ .. కథనం .. పాత్రలను డిజైన్ చేసే విధానంలో .. ఆ పాత్రల నుంచి అవుట్ పుట్ ను రాబట్టే విషయంలో మరింత కసరత్తు చేసి ఉంటే బాగుండేది. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తుంది. ఇంతవరకూ నడిచిన కథ అయితే రొటీన్. ఇక మిగిలిన ఎపిసోడ్స్ ఎలా ఉంటాయనేది చూడాలి.

# 'పెద్ది' ట్రైలర్ డేట్ ఫిక్స్..

### – మెగా మేనియాకు తెరలేచింది!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేయడంతో సోషల్ మీడియాలో సందడి మొదలైంది.('ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఒక రోజు ముందుగా, అంటే జూన్ 3న ప్రీమియర్ షోలు కూడా ప్రదర్శించనున్నారు. విభిన్నమైన కథాంశంతో, భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇండస్ట్రీలో లింగ వివక్షపై కృతి సనన్ సంచలన వ్యాఖ్యలు

భారతీయ చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా కొనసాగుతున్న లింగ వివక్ష, పారితోషికాల అసమానతలపై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. గ్లామర్ ప్రపంచం వెనుక ఉన్న చేదు నిజాలను ఆమె ఎంతో ధైర్యంగా బయటపెట్టారు. చలనచిత్ర నిర్మాణంలో బడ్జెట్ పరిమితులు వచ్చినప్పుడు, నిర్మాతలు మొట్టమొదట హీరోయిన్ల పారితోషికాలకే కోతలు విధిస్తున్నారని కృతి ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా బడ్జెట్‌లో సింహభాగం హీరోల రెమ్యూనరేషన్‌కే వెళుతున్నప్పటికీ, ఖర్చు తగ్గించాలనే ఆలోచన రాగానే కేవలం హీరోయిన్ల దగ్గరే ఎందుకు మొదలుపెడతారని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంలో తాము ఎంతో పోరాటం చేయాల్సి వస్తోందని, నటీనటుల మధ్య ఈ స్థాయి వివక్ష చూపడం సరైనది కాదని ఆమె కుండబద్దలు కొట్టారు. కేవలం పారితోషికాల విషయంలోనే కాకుండా, షూటింగ్ సెట్స్‌లో కూడా హీరోయిన్లు ఎదుర్కొంటున్న చిన్నచూపు గురించి కృతి ప్రస్తావించారు. హీరో సెట్‌లోకి రాకముందే హీరోయిన్ రెడీగా ఉందా లేదా అని పదేపదే తనిఖీ చేస్తారని, హీరో వెయిట్ చేయకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి ఒత్తిడికి గురిచేస్తారని ఆమె పేర్కొన్నారు. నటీనటుల సమయానికి సమానమైన విలువ ఇవ్వకపోవడం చిత్ర పరిశ్రమలో ఉన్న లోతైన అసమానతలకు నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. సమర్థవంతమైన నటనను ప్రదర్శిస్తూ, సినిమాల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, హీరోయిన్లను కేవలం అదనపు ఆకర్షణగా చూడటం మానేయాలని కృతి సనన్ విజ్ఞప్తి చేశారు. పారితోషికం, గౌరవం విషయంలో సమానత్వం ఉండాలని ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు, పరిశ్రమలోని ఇతర నటీమణుల నుంచి కూడా మద్దతు పొందుతున్నాయి.



# ప్రేమ గురించి భావోద్వేగాన్ని వ్యక్తం చేసిన నటి త్రిష



చెన్నై : ఫిల్మ్ స్టార్ త్రిష ఇవాళ తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష ఇవాళ తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాషన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com